www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 135 | హైదరాబాద్ | సోమవారం | 08-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## వరదలో చిక్కుకున్న రెండు ఆర్టీసీ బస్సులు

**వరంగల్ సెప్టెంబర్ 07 (సిద్దిపేట పవర్):**

వరంగల్ నగరంలో భారీ వర్షం కురిసింది. దీంతో ఉదయం వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి కిందికి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ మార్గంలో వెళ్లిన రెండు ఆర్టీసీ బస్సులు వరద నీటిలో చిక్కుకున్నాయి. అందులో ఉన్న ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు వేశారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో మిల్స్ కాలనీ పోలీసులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తాడు సాయంతో బస్సుల్లో ఉన్న ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. అన్నారం, మహబూబాద్ నుంచి వచ్చిన ఈ బస్సుల్లో సుమారు వంద మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటన అనంతరం ఆ మార్గాన్ని పోలీసులు మూసివేశారు. మరో మార్గంలో వాహనాలను మళ్లించారు.





## రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్..

- నారాయణపురంలో ట్రిపుల్ ఆర్ రైతులతో భేటీ అయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- మునుగోడు ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైతే కఠిన నిర్ణయాలకైనా సిద్ధం
- రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మీ వెంటనే ఉంటానని హామీ
- "రాజగోపాల్ రెడ్డిని ఎవ్వరూ ప్రభావితం చేయలేరు" అని స్పష్టం

2

# అక్షరం తేడా ఉన్నా బిల్లు రాదాయె!



- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కొత్త చిక్కు
- ఆధార్ ఆదారంగా బిల్లుల చెల్లింపు విధానం
- వాటిలో చాలా మంది మహిళలకు పుట్టింటి పేరు
- ఇందిరమ్మ రికార్డులలో అత్తింటి పేరు
- ఇలాంటి వాటితో నిలిచిపోతున్న ఇందిరమ్మ బిల్లులు

జనగామ జిల్లాకు చెందిన వెంకటమ్మ పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఆమె పదేళ్ల క్రితం పుట్టింటి పేరుతోతీసుకున్న ఆధార్ కార్డునే ప్రస్తుతం వినియోగిస్తోంది. ఇటీవల ఆధార్ నంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించేలా అధికారులు మార్పులు చేశారు. అయితే వెంకటమ్మ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రంలో అత్తింటివారి పేరు ఉండటంతో ఆధార్ వివరాలతో సరిపోలట్లేదంటూ అధికారులు బిల్లు చెల్లింపు నిలిపేశారు.

2



## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

2

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

2





# హన్మకొండలో రైతుల కోసం పాదయాత్ర..

- వెంకటాపురం నుండి నష్కల్ వరకు రైతుల పాదయాత్ర ప్రారంభం
- దేవాదుల పనులు పూర్తి అయ్యే వరకు కాంగ్రెస్‌ను వదలమన్న ఎర్రబెల్లి
- రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి పై తీవ్ర వ్యాఖ్యలు



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

హన్మకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపురం గ్రామం నుండి స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రైతుల కోసం పాదయాత్రను ప్రారంభించారు. వెంకటాపురం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర నష్కల్ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2వ పేజీలో..

## చర్లపల్లి డ్రగ్స్ కేసులో సంచలన విషయాలు

- చర్లపల్లి, నాచారంలో డ్రగ్స్ తయారీ కేంద్రాలు
- ఒక్కో కిలో డ్రగ్ ధర రూ.50 లక్షలు
- ముంబయి క్రైమ్ బ్రాంచ్‌కు కీలక ఆధారాలు
- నార్కో నోటీసులపై కోర్టును ఆశ్రయించిన విజయ్

2





## కామారెడ్డి బీసీ సభతో రాష్ట్ర రాజకీయాలకు మలుపు

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కవిత వ్యాఖ్యలపై విమర్శలు
- సీబీఐ దర్యాప్తు తప్పదారి పట్టించేందుకు కేసీఆర్ – కవిత డ్రామా: మహేష్
- బీజేపీ సమరభేరి.. బీఆర్ఎస్ భవిష్యత్తు లేదన్న మహేష్ గౌడ్

2

# అక్షరం తేడా ఉన్నా బిల్లు రాదాయె!

సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో సమస్యలు తలెత్తుతున్నాయి. తొలుత లబ్ధిదారులు అందించిన వివరాల ఆధారంగా వారి బ్యాంకు ఖాతా లకు నేరుగా బిల్లులు జమ చేస్తూ వచ్చిన అధికారులు.. ఆయా వివరాలు తప్పుగా నమోదవటం వల్ల బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆధార్ నంబర్ ఆధారంగా చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టారు. అయినా సమస్యలు తగ్గకపోగా కొత్త ఇబ్బందులు మొదలయ్యాయి.

**పొడి అక్షరాలతో పేర్లు...**

గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలోని బృందాలు ఇందిరమ్మ లబ్ధిదారుల పూర్తి పేర్లను ఆధార్ కార్డుల్లోని వివరాల ప్రకారం నమోదు చేయాల్సి ఉండగా కొంత మంది లబ్ధిదారుల విషయంలో సిబ్బంది పొడి అక్షరాలతో సరిపుచ్చారు. ఇంకొందరి ఇంటిపేర్లను పూర్తిగా రాసినా అర్థమయ్యేలా రాయకపోవడం వల్ల కంప్యూటరీకరించే వేళ అక్కడి సిబ్బంది ఇంటి పేర్లను పొడి అక్షరాల్లోకి మార్చారు. దీంతో ఆధార్ కార్డుల్లోని ఇంటి పేర్లు ఒక రకంగా.. ఇందిరమ్మ లబ్ధిదారుల రికార్డుల్లో మరో రకంగా నమోదయ్యాయి. ఫలితంగా ఆధార్‌లోని వివరాల ప్రకారం పేర్లు లేకపోవడంతో లబ్ధిదారులు మారిపోయినట్లు భావిస్తూ అధికారులు బిల్లులను నిలిపేస్తున్నారు.



**పేర్ల స్పెల్లింగ్‌లలో తేడాల వల్ల..**

కొందరు లబ్ధిదారుల పేర్ల స్పెల్లింగ్‌లలోనూ తేడాలు ప్రభుత్వ రికార్డుల్లో నమోదయ్యాయి. ఉదాహరణకు వల్లి అనే పేరును ఆంగ్ల అక్షరాల్లో రాసేటప్పుడు ఆధార్ కార్డులో చివరి అక్షరంగా 'వై'అని ఉంటే.. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం 'ఐ'అని రాశారు. అలాగే సుమతి పేరును ఆంగ్లంలో టీహెచ్ఐ అని ఒకచోట, టీఐ అని మరోచోట నమోదు చేశారు. ఇలాంటి తేడాలను కూడా లబ్ధిదారులు మారినట్టుగానే భావిస్తూ బిల్లుల చెల్లింపును అధికారులు ఆపేస్తున్నారు.

బేస్‌మెంట్ స్థాయి వరకు పని పూర్తయినట్టు ఇందిరమ్మ యాప్‌లో ఫొటోతో సహా అప్‌లోడ్ చేసి 20 రోజులు గడుస్తున్నా బిల్లులు రావట్లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులను సంప్రదిస్తే ఆధార్ కార్డులోని వివరాలతో సరిపోలట్లేదని.. దాన్ని మారిస్తే తప్ప బిల్లు రాదని చెబుతున్నారు.

అయితే తమ ప్రమేయం లేకుండా జరిగిన పొరపాట్లు ఇళ్ల నిర్మాణంపై ప్రభావం చూపుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఫిర్యాదులు వచ్చిన వారి వివరాలను మార్చి బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెబుతున్నారు. చాలామంది లబ్ధిదారులకు ఈ సమస్య తెలియక బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ఫిర్యాదు చేయని వారి బిల్లుల విడుదలలో మరింత జాప్యం జరుగుతోంది.

# చర్లపల్లి డ్రగ్స్ కేసులో సంచలన విషయాలు

- చర్లపల్లి, నాచారంలో డ్రగ్స్ తయారీ కేంద్రాలు
- ఒక్కో కిలో డ్రగ్ ధర రూ.50 లక్షలు
- ముంబయి క్రైమ్ బ్రాంచ్‌కు కీలక ఆధారాలు
- నార్కో నోటీసులపై కోర్టును ఆశ్రయించిన విజయ్

సిద్దిపేట పవర్, హైదరాబాద్:



హైదరాబాద్‌లో మరోసారి భారీ స్థాయి డ్రగ్స్ రాకెట్ వెలుగులోకి వచ్చింది. చర్లపల్లి డ్రగ్స్ కేసులో ముంబయి క్రైమ్ బ్రాంచ్, తెలంగాణ నార్కో బ్యూరో సంయుక్త దర్యాప్తుతో కీలక అంశాలు బయటపడ్డాయి. దర్యాప్తు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, విజయ్ ఓలేటి అనే వ్యక్తి చర్లపల్లి, నాచారం ప్రాంతాల్లో మెఫిడ్రిన్ (Mephedrone) తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి, డ్రగ్స్‌ను విస్తృతంగా విక్రయిస్తున్నాడు. ప్రతి సారి ఐదు కిలోల చొప్పున డ్రగ్స్‌ను తయారు చేసి, ఒక్కో కిలోను సుమారు రూ.50 లక్షల ధరకు విక్రయించినట్లు సమాచారం. ఈ లావాదేవీల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అధికారులు గుర్తించారు.

డ్రగ్స్ వ్యాపారం కోసం విజయ్ ప్రత్యేకంగా ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెట్‌వర్క్‌ను విస్తరించి, వినియోగదారులకు సరఫరా చేశాడు. ప్రతి సారి 5 కిలోల వరకు సరఫరా చేస్తూ, డ్రగ్ మాఫియాలో కీలక వ్యక్తిగా ఎదిగాడు. విజయ్ గ్యాంగ్‌పై ముంబయి క్రైమ్ బ్రాంచ్ ఇప్పటికే పూర్తి ఆధారాలను సేకరించింది. ఈ రాకెట్ గత 10 ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ, ఎనిమిది నెలల క్రితం మాత్రమే తెలంగాణ నార్కో బ్యూరో దృష్టికి వచ్చింది.

వెంటనే విచారణ ప్రారంభించి, నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ తయారీ, విక్రయాలపై నార్కో బ్యూరో నోటీసులు జారీ చేయడంతో విజయ్ కోర్టును ఆశ్రయించాడు. అయితే, అతని డ్రగ్స్ నెట్‌వర్క్‌పై దర్యాప్తు మరింత ముమ్మరమైంది. ఈ కేసుతో తెలంగాణలో మాదక ద్రవ్యాల మాఫియాపై మరింత కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# కామారెడ్డి బీసీ సభతో రాష్ట్ర రాజకీయాలకు మలుపు

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కవిత వ్యాఖ్యలపై విమర్శలు
- సీబీఐ దర్యాప్తు తప్పుదారి పట్టించేందుకు కేసీఆర్ – కవిత డ్రామా: మహేష్
- బీజేపీ సమరభేరి.. బీఆర్ఎస్ భవిష్యత్తు లేదన్న మహేష్ గౌడ్

సిద్దిపేట పవర్, హైదరాబాద్:



కామారెడ్డి జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సభ ఘనంగా జరిగింది. ఈ సభ బీజేపీకి కనువిప్పు కలిగించేలా, రాష్ట్ర రాజకీయాలకు మలుపు తిప్పేలా నిలుస్తుందని బీజేపీ నేత మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల బారిన పడింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో భారీ దోపిడి జరిగింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కవిత స్వయంగా ఒప్పుకోవడం చాలా ఆశ్చర్యకరం. వాటా లో తేడా కారణంగానే కవిత నిజం చెబుతున్నట్లు అర్థమవుతోంది" అన్నారు.

అలాగే మహేష్ కుమార్ గౌడ్ మరింత తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కవిత దోపిడీ గురించి చెప్పి ఉంటే సన్మానించేవాళ్లం. కానీ ఇప్పుడు ఆమె వ్యాఖ్యలు అనుమానాస్పదంగా ఉన్నాయి. కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకు కేసీఆర్ - కవిత డ్రామా ఆడుతున్నారు" అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాల్లో లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. "ఈ విషయాన్ని నేను ముందే చెప్పాను. బీజేపీ నాయకుల బండారం బయట పెట్టేందుకు సగం క్యాబినెట్‌నే కామారెడ్డికి తీసుకువచ్చారు. ఈ సభ ద్వారా కేంద్రంపై సమర భేరి మోగిస్తాం. బండి సంజయ్, కిషన్ రెడ్డి బండారాన్ని బయట పెడతాం" అని ఆయన హెచ్చరించారు.



## రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్..

- నారాయణపురంలో ట్రిపుల్ ఆర్ రైతులతో భేటీ అయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మీ వెంటనే ఉంటానని హామీ

సిద్దిపేట పవర్, హైదరాబాద్:

యాదాద్రి జిల్లా నారాయణపురం మండల కేంద్రంలో ట్రిపుల్ ఆర్ బాధిత రైతులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి రాజకీయ వేడి చర్చలకు దారి తీశాయి. రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ రాజగోపాల్ రెడ్డి, "గతంలో నా రాజీనామా వల్ల మునుగోడు నియోజకవర్గానికి మేలు జరిగిందని నాకు గర్వంగా ఉంది. నాకు మంత్రి పదవి హామీ ఇచ్చిన విషయం నిజమే కానీ, అది ఆలస్యమైనా నేను ఓపికగా ఎదురుచూస్తాను. నాకు వ్యక్తిగతంగా అన్యాయం జరిగినా పర్వాలేదు. కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతటి నిర్ణయమైనా తీసుకోవడానికి నేను వెనకాడను" అని స్పష్టం చేశారు.

అలాగే, "రాజగోపాల్ రెడ్డిని ఎవ్వరూ ప్రభావితం చేయలేరు. ట్రిపుల్ ఆర్ రైతుల సమస్యలు పరిష్కారమవ్వాలంటే ప్రభుత్వం కదలాల్సిందే. అవసరమైతే ప్రభుత్వాన్ని స్తంభింపజేయడానికైనా సిద్ధంగా ఉన్నాను. రైతుల కోసం నేను ఎంతటి త్యాగమైనా చేయడానికి వెనకాడను. ట్రిపుల్ ఆర్ రైతులకు న్యాయం జరిగేంతవరకు వారితోనే ఉంటాను" అని ఆయన హామీ ఇచ్చారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో రైతుల్లో కొత్త ఆశలు వెల్లివిరిసినట్లు కనిపించింది. మరోవైపు, ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ చర్చనీయాంశంగా మారాయి.



## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

సిద్దిపేట పవర్, హైదరాబాద్:

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు.

ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



## 'కామారెడ్డి సభ జనసంద్రం అవుతుంది.. అది కేంద్రం చూస్తుంది'

సిద్దిపేట పవర్, కామారెడ్డి:

ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. రెండు లక్షల మందితో బీసీ సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను కామారెడ్డిలో నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఆ సభకు పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యలను టీపీసీసీ ఆహ్వానించనుంది.

దీనిలో భాగంగా ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 7వ తేదీ) కామారెడ్డిలో ముఖ్య నాయకులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీహరి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. దీనిలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిందన్నారు.

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కామారెడ్డిలో భారీ వర్షం పడి చాలా నష్టం జరిగింది. దేశంలోని ఏ వర్గం వారు ఎంత ఉంటే అంత శాతం ఫలాలు పొందాలి. అదే నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. అందుకే అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డిల భరతం పట్టడానికి కామారెడ్డిలో బీసీ సభను పెడుతున్నాం. బండి సంజయ్ లేచిన మొదలు ఆలయాలు చుట్టూ తిరుగుతూ ఓట్లు అడుక్కుంటున్నారు.

బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీసీ బిల్లును సాధించుకుంటాం. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకుంటాం. బండి సంజయ్ ఒక దేశ్‌ముఖ్‌ల వ్యవహరిస్తున్నారు. బండి సంజయ్ సెక్యూరిటీ లేకుండా తిరుగు.. నేను సెక్యూరిటీ లేకుండా తిరిగేందుకు సిద్ధంగా ఉన్నా. ఈనెల 15న జరిగే సభ ద్వారా బీజేపీ దొంగ ఆట కట్టిస్తాం. అరవింద్ ఒక్కసారి అయినా బీసీల గురించి మాట్లాడలేదు. బండి సంజయ్.. బీసీ బిల్లును మోదీ కాళలు పట్టుకుని ఆమోదింపజేసే సత్తా ఉందా?, మోదీ టెక్నికల్‌గా బీసీ.. కానీ బీసీలపై ప్రేమ లేదు. ఈనెల 15వ తేదీన కామారెడ్డి సభ జనసంద్రం అవుతుంది.. అది కేంద్రం చూస్తుంది. బీసీ జీవితాలను మలుపు తిప్పే సభ కామారెడ్డిలో జరగబోతుంది' అని పేర్కొన్నారు.

## హన్మకొండలో రైతుల కోసం పాదయాత్ర..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారు.

దేవాదుల పనులు పూర్తి చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదు" అని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడడం అలవాటు. కడియం శ్రీహరి చెప్పే మాటలన్నీ తుపాకి రాముని మాటల్లా ఉంటాయి. ఇద్దరూ తోడు దొంగలే. ఇద్దరూ నా వెంట తిరిగిన వాళ్లే, వాళ్ల గుణం, క్యారెక్టర్ నాకు బాగా తెలుసు" అని ఎర్రబెల్లి ఆరోపించారు.



తన రాజకీయ ప్రస్థానం గురించి ప్రస్తావిస్తూ.. "నేను ఏడు సార్లు గెలిచాను. మూడుసార్లు గెలిచినవాడు అబద్ధాలతో ముఖ్యమంత్రి అయ్యాడు. అమ్మాయి చేతిలో నేను ఓడిపోయానని కడియం శ్రీహరి ఎద్దేవా చేస్తున్నారు. నేను ఏడు సార్లు గెలిచాను, నువ్వు ఎన్నిసార్లు గెలిచావో, ఎన్నిసార్లు ఓడావో గుర్తు చేసుకో" అని ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు మంచి ఏదో, చెడు ఏదో బాగా అర్థమైందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మరింత పెరుగుతుందని అన్నారు.

# ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

సిద్దిపేట పవర్, హైదరాబాద్:



ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు.

అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం.


మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. అధికార టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయేలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించాయి. అదేవిధంగా, ఏ కూటమిలోనూ లేని వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ మీద శనివారం జైలు నుంచి విడుదలయ్యారు.

సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలు భిన్న వైఖరులతో ముందుకు సాగుతున్నాయి.


## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చౌదరిపల్లి నరేష్


**చేర్యాల, సెప్టెంబర్ 7 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం కాషగుడిసెలు గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న చౌదరిపల్లి నరేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా నరేష్ ఈరోజు SC,ST చైర్మన్ బక్కీ వెంకయ్య, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు..ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల్లో నేను కూడా ఎన్నిక అవడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డు కూడా మా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం ఒక మరిచిపోలేని అనుభవం అని తెలిపారు...నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన నా సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు అని నరేష్ తెలిపారు..



## వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసిన జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్ డి సి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ గత 3 రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి. వారి వెంట మాదాసు శ్రీనివాస్ ఆలేటి సంతోష్ రెడ్డి రాచమల్ల ఉపేందర్ రెడ్డి చిలుకూరి మాధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## మోసం చేసిన సర్కారు... తాడోపేడో తెల్చుకుందాం:మంద కృష్ణ మాదిగ

**రామచంద్రాపురం సెప్టెంబర్ 07(సిద్దిపేట పవర్):**ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పింఛన్ల పెంపు తక్షణమే అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు, మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కొల్లూరులోని బీఆర్జీ ఫంక్షన్ హాల్లో 'చల్లో కొల్లూరు మహా గర్జన' పేరుతో ప్రజా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 21 నెలలు పూర్తయ్యాయన్నారు. ఆయన విజయం కుటుంబం, సామాజిక వర్గం వేసిన ఓట్లు కారణం కాదన్నారు. 55 లక్షల పేద ప్రజలు పింఛన్ల పై నమ్మకంతో వేసిన ఓట్లే ఆయన గెలుపునకు కారణమన్నారు. ఎన్నికల ముందు 45 లక్షల మంది పింఛన్‌దారులు ఉన్నారన్నారు. అప్పటి నుంచి మరో 10 లక్షల మంది అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలు, ఒంటరి మహిళలకు రూ.4,000 పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 10 లక్షల మంది దరఖాస్తు దారులకు కూడా ఈ పరిహారం వర్తిస్తుందని, డిసెంబర్ 9, 2023 నుంచి ఆ డబ్బును నేరుగా పింఛన్‌దారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఇంత కాలం అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో గానీ, వెలుపల గానీ ప్రతిపక్ష పార్టీలు, నాయకులు మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. తమ మేనిఫెస్టోలో కూడా రూ.6,000 పింఛన్ హామీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ కూడా దీనిపై ఒత్తిడి చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తమ వాగ్దానాలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్నారు అయినా, అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం రెండూ తమ బాధ్యతలలో విఫలమయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచలేదన్నారు. కేసీఆర్ డిమాండ్ చేయడం లేదన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజున పెంచిన పింఛన్లు జమ చేస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఓట్లు గెలవడానికి చేసిన రాజకీయ స్టంట్ తప్ప మరేమీ కాదన్నారు. తనను నమ్మి ఆశలు పెట్టుకున్న 55 లక్షల మందికి ద్రోహం చేసి నట్టేనన్నారు. ఇది పేద కుటుంబాల నుంచి వచ్చిన పింఛన్దారుల పోరాటం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరికి ఈ బాధ తెలియడం లేదన్నారు. పింఛన్ పై ఆధారపడిన కుటుంబం నుంచి వచ్చిన వాడిని కాబట్టి ఈ బాధను అర్థం చేసుకున్నామన్నారు. అందుకే జూలై 15 నుంచి తెలంగాణలోని గ్రామ గ్రామాన పర్యటిస్తున్నానని తెలిపారు. ఇకపై ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో ధర్నా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ విజయవాడ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొల్లూరు గ్రామ అధ్యక్షులు వై ప్రమోద మాదిగ మాట్లాడుతూ చిన్నారుల గుండె సమస్యలపై పోరాటం చేసిన మహానుభావుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పింఛన్ పెంపును ఇక ఎంత మాత్రం ఉపేక్షించడానికి వీల్లేదన్నారు. ఈ మహా గర్జనలో తెలంగాణ నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ఇన్చార్జ్ వీఎస్ రాజు మాదిగ నియోజకవర్గం లోని వికలాంగులు ,ఒంటరి మహిళలు తదితర పెన్షన్ దారులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయి

**హైకోర్ట్ జస్టిస్ (రిటైర్డ్) చంద్రకుమార్ :**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 07 ( సిద్దిపేట పవర్)** :కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి 7 మద్దతు ఇస్తూ తీర్పునిచ్చారని ఆరోపించడం దురదృష్టకరమని ఉమ్మడి ఏపీ హైకోర్టు (రిటైర్డ్) జస్టిస్ చంద్రకుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతిపక్ష ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి సంఘీభావంగా ఆదివారం ఉదయం సికింద్రాబాద్ బోయిగూడలోని నాలెడ్జ్ సెంటర్‌లో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు బన్నూరు కొండారెడ్డి అధ్యక్షతన న్యాయవాదుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి అభ్యర్థి రాధాకృష్ణన్ గురించి చెప్పుకోదగ్గ విషయాలు ఏమీ లేకపోవడంతో జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా నిస్సత్తువ ఆరోపణలు చేస్తున్నారని జస్టిస్ చంద్రకుమార్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టించడానికి అనైతికచర్యలకు పాల్పడుతున్నారని, దీనికి నిలువెత్తు నిదర్శనం 58వ స్థానంలో ఉన్న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విపుల్ మనుభాయ్ పంచోలిని ఇటీవల భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారని, సుప్రీంకోర్టు కొలీజియంలోని జస్టిస్ నాగరత్న వ్యతిరేకించినా పట్టించుకోలేదని ఆయన వివరించారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలందరిపై ఉందని జస్టిస్ చంద్రకుమార్ నొక్కిచెప్పారు. ఇప్పటికైనా గ్రహించి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఉపరాష్ట్రపతి ఎన్నిక రాజ్యాంగానికి, రాజ్యాంగ వ్యతిరేకతకు జరుగుతున్న పోరు అని, రాజ్యాంగ పరిరక్షణకు మనమందరం పాటుపడాలని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రెహ్మాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అడ్వకేట్ల పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. బిఆర్ఎస్ నేతలు ఎరువు బస్తాలు ఇస్తే ఓటేస్తామని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ని అనడం హాస్యాస్పదమని, ఎరువు బస్తాలకు, ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఏమైనా సంబంధముందా అని రెహ్మాన్ ప్రశ్నించారు ? బిఆర్ఎస్ కు ఉన్న ఆ రెండు ఓట్లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి వేయకపోతే భవిష్యత్తులో బిఆర్ఎస్ నేతలను



తెలంగాణ ప్రజలు క్షమించరని రెహ్మాన్ హెచ్చరించారు.సమావేశంలో కన్వీనర్ బన్నూరు కొండారెడ్డి న్యాయవాదుల తరపున ఎంపీలందరికీ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి ఓటువేసి ఉపరాష్ట్రపతిగా గెలిపించాలంటూ ఈమెయిల్స్ పంపిద్దామని తీర్మానం ప్రవేశపెట్టగా న్యాయవాదులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. న్యాయవాదులతో సమావేశ హాల్‌లో ఏపీసీఎల్సీ నేత సురేష్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ప్రొఫెసర్ వాగేష్, గోవర్ధన్, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్ బాబు, బీవీ శేషగిరి, డా. అశోక్ కుమార్ తదితరులు ప్రసంగించారు. ఏఎంఏసీఏస్దైరెక్టర్లు తోర్నాల గిరి, అర్మల మహేశ్వర్, హయత్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్,అడ్వకేట్లు టీవీఎం శ్రీనివాస్, మల్కాగ్గిరి రవికుమార్, ఉమర్, ఎ. నరేన్ రాజా, పట్లోల్ల జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




టర్ రెహమాన్ ఆధ్వర్యంలో జెడ్ హంగేర్ బట్టల షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్ చేతుల మీదుగా హట్ట హాసంగా ప్రారంబించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూగజ్వేల్ పట్టణం ... చేయాలన్నారు. ప్రతి యువత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్తర్ బేగ్ జహంగీర్ ఖాన్, జాఫర్, మథిన్ ఖాన్, అబ్దుల్ గాయబ్, అజార్, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా తో పాల్గొన్న చేర్యాల నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 7 (సిద్దిపేట పవర్)**


జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,మాజీ FDC చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లి వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా పని చేస్తున్న ప్రతాప్ రెడ్డి వారి తల్లిని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని అన్నారు... కార్యక్రమంలో సందీప్ రెడ్డి, చేర్యాల పట్టణ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, యువజన నాయకులు తాండ్ర సాగర్, సోషల్ మీడియా వారియర్ గోనెపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు..




## ముదిరాజుల బీసీ "ఏ" అమలు మాట మర్చిపోయినవా రేవంత్ రెడ్డి?

**సిద్దిపేట బ్యూరో**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాలకు ఇచ్చిన హామీ బీసీ"ఏ"లోకి మార్చే అంశాన్ని మరిచిపోయి ముదిరాజులను చిన్నచూపు చూస్తున్నాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో ముదిరాజులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు రాష్ట్ర యువత అధ్యక్షులు పడితే ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడికల వెంకటేశం లతో కలిసి మాట్లాడుతూ తరాలు మారుతున్న గాని ముదిరాజుల బతుకులు మారడం లేదని ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని గద్దెనెక్కి ముదిరాజుల అంశాన్ని తుంగలో తొక్కుతున్నారని అందులో భాగమే రేవంత్ రెడ్డి పన్నాగమని ఎన్నికల సమయంలో ముదిరాజుల డిమాండ్ బీసీ డీ నుండి బిసి ఏలోకి మార్చడానికి జీవో 15/2019 అమలు ప్రస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి 20 నెలలు గడుస్తున్నా ముదిరాజ్ అంశాన్ని పక్కన పెట్టి ముదిరాజుల వాటా తేల్చకుండా బీసీ గళంతో మరోమారు మోసం చేయాలని చూస్తున్నాడని స్థానిక సంస్థలు దగ్గర పడుతుండడంతో బీసీ విజయోత్సవ సభ కామారెడ్డిలో ఏర్పాటు చేసుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడని కానీ ఈ లోపు ముదిరాజుల వాటా కోటా తేల్చకుంటే కామారెడ్డిలో ఏర్పాటుచేసిన రేవంత్ రెడ్డి విజయోత్సవ సభను అడ్డుకుంటామని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, పడిగే ప్రశాంత్, చింతమడక రాజన్న, టైగర్ సత్తి, తోట్ల పరిసరాములు, గాడిచర్ల నాగరాజు, యాట రాజేష్ ముదిరాజ్, మొత్తుకు శ్రీనివాస్, సందిల భద్రయ్య, పాతర్ల వెంకటేశ్వర్లు, నాయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## చంద్రగ్రహణం ఎఫెక్ట్: ఆలయాల మూసివేత

**రేపు సంప్రోక్షణ తర్వాత తెరుచుకోనున్న గుళ్ళు..**



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 07 ( సిద్దిపేట పవర్)** :చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి సిటీలోని ఆలయాలను మూసివేశారు. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం ఉండటంతో సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయం, పద్మారావు నగర్ లోని స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్య స్వామి, బల్కంపేట ఎల్లమ్మ,పోచమ్మ ఆలయాల్లోని అర్చకులు శాస్త్రబద్ధంగా ఆదివారం మధ్యాహ్నం మూసివేశారు. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత సోమవారం ఉదయం ఆయా ఆలయాలను తెరచి, సంప్రోక్షణ(శుద్ధి)చేసిన అనంతరం భక్తులకు ఆలయాల సందర్శనలకు అనుమతిస్తామని పండితులు తెలిపారు.



## అందరి సహకారంతో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతం

**చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 07 ( సిద్దిపేట పవర్ )** :చిలకలగూడ డివిజన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు ముగిశాయని ఏసీపీ కే.శశాంక్ రెడ్డి అన్నారు. పోలీసులకు స్థానిక ప్రజలు అందించిన సహకారంతో ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. సిటీ పోలీస్ కమిషనర్, అడిషనల్ సీపీ ఆదేశాలతో ఈస్ట్ జోన్ డీసీపీ, అడిషనల్ డీసీపీ పర్యవేక్షణలో ఉత్సవాలకు నెల ముందు నుంచే ప్లానింగ్ తో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పలు మార్లు ఈ మేరకు స్థానిక పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పీస్ కమిటీ సభ్యులతో కలసి కో ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించుకొన్నామన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రుల పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి లు

**విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రులు**

**సిద్దిపేట బ్యూరో:** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,విధిగా మెనూ పాటించాలని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, యువజన క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు సూచించారు. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రుల పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో బుష్ క్లియర్ చేయాలని సూచించారు.. విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు..ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని సూచించారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని ,క్రీడల్లో రాణించాలని సూచించారు..విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు..






# సుమనమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన.. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి...

10 వేల ఆర్థిక సహాయం...

**మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిధి** నిజాంపేట మండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి .రవీందర్ తల్లి సుమనమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆదివారం తిప్పనగుల్ల గ్రామానికి చేరుకొని సుమనమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రవీందర్ ను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు.సుమనమ్మ మరణించడం చాలా బాధాకరమని అన్నారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. అదేవిదంగా నార్ల పూర్ గ్రామానికి చెందిన బెజనమైన అనసూయ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూపాయలు 10 వేలు ఆర్థిక సాయం అందించారు. వీరి వెంట మండల అధ్యక్షుడు పరిపటి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్,గోపరి,నర్సింలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,అబ్దుల్ సొసైటీ,మాజీ చైర్మన్,కిష్ట రెడ్డి, నాయకులు యాదగిరి స్వామి, వెంకటస్వామి గౌడ్,రంజిత్ గౌడ్,నాయిని,లక్ష్మణ్ నరేందర్,అజీజ్,ఉన్నారు...




# గంగమ్మ ఒడిలోకి బొజ్జ గణపయ్య ..!

- బాయ్ బాయ్ గణేశా.. పోయిరావయ్య గణేశా..
- కమనీయం రమనీయంగా శోభయాత్ర
- భారీ బందోబస్తు మధ్య గణేష్ నిమజ్జనం
- ప్రశాంతంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

**సిద్దిపేట పవర్, దుబ్బాక, సెప్టెంబర్ 07** వినాయక నిమర్జనం ఉత్సవం దుబ్బాక పట్టణంలో అంగరంగ వైభవంగా,కమనీయంగా ఆదివారం ముగిసింది. శనివారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా డీజే చెప్పులతో, డప్పు చప్పులతో సాగింది. చిన్న పెద్ద తేడా లేకుండా ఇట్టి శోభ యాత్రలో పాల్గొని నృత్యాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా దుబ్బాక సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో శోభయాత్ర సాగింది. 11 రోజులు ఘనంగా గణనాథుడు పూజలందుకొని ఆదివారం గంగమ్మ ఒడిలో చేరాడు. ఆ గణనాధునికి ప్రజలు బాయ్ బాయ్ చెప్పి మళ్లీ రావయ్యా గణపయ్య అని నిమజ్జనం చేశారు. దుబ్బాకలో సుమారు 30 కి పైగా విగ్నేశ్వరులను నిమజ్జనం చేశారు. స్థానిక పెద్ద చెరువు వద్ద శ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు తో నిమజ్జన కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటల వరకు పూర్తి చేశారు. దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో చెరువు వద్ద సిబ్బందిని నియమించాడు. అంతేకాకుండా రెండు క్రేన్లను ఏర్పాటుచేసి అట్టి క్రేన్ల సహాయంతో చెరువులో గణేశుని నిమజ్జనోత్సవం కమనీయంగా కొనసాగింది. ఇట్టి వినాయక ఉత్సవాలు 11 రోజులు భక్తి శ్రద్ధలతో యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రజలు పండుగ వాతావరణంగా నిర్వహించుకున్నారు.






# ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన శోభయాత్ర

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** 07సెప్టెంబర్2025 : జిల్లా వ్యాప్తంగా ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య వినాయక శోభయాత్ర నిమజ్జనం కార్యక్రమం ముగిసిందని సీపీ హర్షం వ్యక్తం చేశారు. సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బందిని వినాయక మండపాల ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులు వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో సంతోషంగా, ఆనందోత్సాహాల నడుమ కుల మతాలకు అతీతంగా జరిగాయని, 11 రోజులపాటు పూర్తి నిబద్ధతో విధులు నిర్వర్తించి, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసినందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి అభినందించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పని చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కృషి వల్లనే వినాయక ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా ప్రశాంతంగా గణపతి ఉత్సవాలను పూర్తి చేయడానికి సహకరించిన వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మెంబర్లు హిందూ సంఘాల నాయకులకు, ప్రత్యేక అభినందనలు పోలీస్ కమిషనర్ తెలియజేశారు.



# ఇంకేనాళ్ళు ప్రజల తిప్పలూ... కెనాల్ కాలువల మరమ్మతులు చెయ్యరా..

- తిప్పనగుల్ల హైదర్ చెరువు కెనాల్ కాలువను వెంటనే మరమ్మతులు చేపట్టాలి...
- రైతులకు నష్టపరిహారం చెల్లించాలి....
- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...



**మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిధి** నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో గల హైదర్ చెరువు కాలేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ కాలువను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, పరిశీలించారు. హైదర్ చెరువుకు కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు వచ్చేవి గత మూడు సంవత్సరాల క్రితం పుష్కలంగా పంటలు పండేవి,గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కెనాల్ కాలువ తెగిపోవడంతో రైతుల పంట పొలాలు నీట మునిగి పంట నష్టం వాటిలింది అన్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా హైదర్ చెరువుకు నీళ్లు వచ్చేవని భారీ వర్షాలకు హైదర్ చెరువు నుండి కెనాల్ కు నీళ్లు రివర్స్ పోవడం ద్వారా కాలువ తెగిపోవడం జరిగింది అన్నారు. రైతుల పంట పొలాలు ముని పోడమే కాకుండా చెరువులో నీళ్లు లేకుండా పోతున్నాయని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులకు అడిగితే మాకు సంబంధం లేదని కాలేశ్వరం ప్రాజెక్టు వాళ్లకు సంబంధం అనడంతో కాలేశ్వరం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి త్వరగా తెగిపోయిన కాలువ పనులను పునరుద్ధరించాలని సూచించారు. ఇట్టి విషయాన్ని ప్రజావాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. భారీ వర్షాలకు బ్రిడ్జిలు కల్వర్టులు దెబ్బ తినడంతో రామయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లేదారి లో నందిగామ బ్రిడ్జి కృంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా కల్వకుంట నుండి పులిమామిడి ప్రగతి ధర్మారం నుండి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు.నిజాంపేట నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కూలిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఈ రెండు మూడు రోజులలో దెబ్బతిన్న బ్రిడ్జి కల్వర్టుల పనులు ప్రారంభించక పోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు,పంట పొలాలలో ఇసుక మెటలు పెట్టడం ద్వారా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,మాజి సొసైటీ చైర్మన్ పప్పుల. కిష్టారెడ్డి, నాయకులు వెంకటస్వామి గౌడ్, రంజిత్ గౌడ్ ,నాయిని లక్ష్మణ్, నరేందర్ నాయక్, మొగులస్వామి, రమేష్, వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కిలకం..!

**సిద్దిపేట పవర్, దుబ్బాక, సెప్టెంబర్ 07:**




ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జర్నలిస్టుల డేను పురస్కరించుకొని ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు పూదూరి శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, బాల్ లింగం జర్నలిస్టులను చేనేత టవల్స్ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ... మాజీ ఎంపిటిసి పర్శరాములు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను అనునిత్యం తెలుసుకుంటూ ప్రజా ప్రభుత్వాలకు అందజేయడం జర్నలిస్టు పాత్ర కీలకమైనదని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు కాకి కొండల మాదిగ, ఎంఎస్ పి అధ్యక్షులు జిడిపల్లి రాజశేఖర్ మాదిగ. మాట్లాడుతూ,అన్ని పార్టీలలో భాగంగా మాదిగలకు అవకాశం కల్పించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూర్చేలా జర్నలిస్టులు చూడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాకి కొండల్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు జీడిపల్లి రాజశేఖర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, సీనియర్ నాయకులు లింగాల పరశురాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొట్ల మోహన్ మాదిగ. రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ చంద్రశేఖర్ పదవి విరమణ...

- జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ పదవీ విరమణ..
- ఆసుపత్రి సేవలు భేష్...
- మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి...




**మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిధి** జిల్లా ఆసుపత్రిలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే కొండాపూర్ సూపర్డెంట్ గా వెళ్లి గత నెలలో పదవి విరమణ పొందిన డాక్టర్ పి. చంద్రశేఖర్ సన్మాన కార్యక్రమం ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పాల్గొని డాక్టర్ చంద్రశేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవలతోనే గుర్తింపు ఉంటుందన్నారు,ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తేనే వారు కలకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. డాక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చంద్రశేఖర్ ప్రజలకు ఎన్నో సేవలను అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కొట్టాల. విశ్వం, భీమరి కిషోర్ జయరాజ్,ఆర్ కె.శ్రీనివాస్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు లింగారెడ్డి,జుబేర్ అహ్మద్, రైలు ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రీ ప్రైమరీ శ్రీవిద్య ను అంగన్వాడి నిర్వహించాలి

- పోటీ సెంటర్లను రద్దు చేయాలి
- కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలి
- సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు



**సిద్దిపేట పవర్, సిద్దిపేట, సెప్టెంబర్ 07** ప్రైమరీ శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్మిక కర్షక భవన్ కార్యాలయలొ జరిగిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియూ)జిల్లా కమిటీ సమావేశంలొ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత తీసుకొచ్చిన ప్రీ పై ఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నియమించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదరపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి డిమాండ్ చేసారు. పీఎంశ్రీ విద్య, పోటీ సెంటర్ల కోసం ఈ నెల 1 నుంచి 9 తొమ్మిది వరకు నిర్వహిస్తున్న కొత్తవారికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు, అంగన్వాడి యూనియన్ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ పీఎం విద్య పై నా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదన్నారు. ఇది ప్రభుత్వ విద్యను బలపెత్తం చేయకపోగా, ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ సమస్తను నిర్వీర్యం చేసేందుకు ఈ విధానం ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు కావాల్సింది. విద్య ఒకటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికారం అత్యంత ముఖ్యమైనది ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు మానసిక అభివృద్ధి వయసులోనే జరుగుతుంది. వయసును బట్టి కావలసిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యంతో 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల ఉండదు. ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా పిల్లలకు రావు. పైగా శారీరక మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటగంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడు సమాజం యొక్క పరిస్థితులలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్ట్మెంటు బలోపేతం కోసం, మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే, ప్రైవేట్ విద్యను నిర్వీర్యం చేయాలని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. శారీరక మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం విద్యను అందించడానికి కావలసిన విద్య ఆరవతతో పాటు అపరమైన అనుభవం ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉంది అన్నారు. అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్య మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, విద్య రెండు సమాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యను బలపరచాలని, 50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందాం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. అదనపు బీఎల్ఓ డ్యూటీ చేసి రద్దు చేసి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి ఐసిడిఎస్ను సమస్త ఘాతం చేయాలి ఐసిడిఎస్ను పక్కనపెట్టి ఇతర సంస్థకు ద్వారా ఆయా టీచర్లను నియమించడం వ్యతిరేకిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ప్రీ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కాలిపోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రద్దు చేయనిచో కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆ పనిచో..._ _ _ ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మ, ఉపాధ్యక్షులు వీరమణి, కళావతి, జిల్లా కమిటీ సభ్యులు బాలవ్వ, యశోద, గీత, సరోజన, దుర్గాలత, సత్యలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.